VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 73
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
గురువారం 24 జూలై 2025

# ఏడాదిలోగా 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధిస్తాం

- ఆంధ్రప్రదేశ్‌ని పెట్టుబడులకు గేట్ వేగా మార్చుతాం
- నిర్మాణ రంగం, నాలెడ్జ్ ఎకానమీ ప్రాజెక్టులకు అమరావతిలో అవకాశం
- ఏపీలో నో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం
- యూఏఈ నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ సమక్షంలో ఏపీఈడీబీ -యూఏఈ ఇన్వెస్టోపియా మధ్య ఎంఓయూ







**అమరావతి,కలంకౌంటర్ :** అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ గేట్ వేగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తుందని అన్నారు. అందుకు అనువుగా రాష్ట్రంలో విధానాలకు రూపకల్పన చేశామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ప్రాజెక్టులకు తాను సమన్వయకర్తగా ఉంటానన్నారు. సుదీర్ఘ తీర ప్రాంతంతో పాటు చమురు, గ్యాస్, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్, పర్యాటకం, ఆతిథ్యం ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని ప్రైవేట్ హోటల్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ 2025 సదస్సుకు యూఏఈ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. వ్యూహాత్మకంగా తూర్పు తీర ప్రాంతంలో ఉన్న ఏపీ ఉత్తర- దక్షిణ భారత్‌లకు వారధిగా ఉందని సీఎం అన్నారు. భారత్‌లో ఏపీని సందర్శించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడాలని దావోస్‌లో యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రిని ఆహ్వానించానని...ఈ మేరకు ఏపీలోని విజయవాడలో ఇన్వెస్టోపియా సదస్సు నిర్వహించినందుకు అబ్దుల్లాకు ధన్యవాదాలు చెబుతున్నానని సీఎం వ్యాఖ్యానించారు.


**యూఏఈ-భారత్ సంబంధాల్లో ఏపీది కీలకపాత్ర..** ప్రతికూలతలు, సవాళ్లు ఉన్నా దుబాయ్‌ని పర్యాటక స్వర్గధామంగా అక్కడి పాలకులు మార్చారని ముఖ్యమంత్రి అన్నారు. దుబాయ్‌లో ఇంటర్నెట్ సిటీ ఏర్పాటు చేస్తే తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించానని అన్నారు. 2021లో ప్రపంచం అంతా కరోనా ప్రభావంతో ఇబ్బందుల్లో ఉంటే యూఏఈ విభిన్నంగా ఆలోచించి ఇన్వెస్టోపియాను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు తలుపులు తెరిచిందని అన్నారు. 1.1 కోట్ల మంది జనాభా ఉన్న యూఏఈలో 38 శాతం మంది భారతీయులు ఉన్నారని వివరించారు. విశ్వసనీయమైన భాగస్వామ్య దేశంగా భారతీయులకు యూఏఈ విస్తృతమైన అవకాశాలు కల్పిస్తోందని, అలాగే భారతీ-యులు కూడా ఆ దేశానికి సేవలు అందిస్తున్నారని అన్నారు. 2024-25లో 100 బిలియన్ డాలర్ల వాణిజ్యం భారత్ - యూఏఈల మధ్య జరిగితే అందులో 1.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఏపీ నుంచి జరిగిందని సీఎం తెలిపారు.

**భారత్ ఆర్థిక లక్ష్యాలు- ఏపీ ప్రత్యేకతలు:** ప్రస్తుతం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ..2029 నాటికి మూడో స్థానానికి చేరుతుందని అన్నారు. ఈ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ కూడా కీలకమైన భాగస్వామి అవుతుందని సీఎం స్పష్టం చేశారు. తూర్పు తీర గేట్ వేగా ఉన్న ఏపీ వ్యూహాత్మకమైన ప్రాంతంలో ఉందని, అపారమైన వనరులు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక

- 2లో

# విశాఖకు మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు

- రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు 9వ SIPBలో ఆమోదం
- 4 కంపెనీల ద్వారా 50 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు
- ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఇమేజ్ పెరుగుతుందన్న నారా లోకేష్
- భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలన్న సిఎం
- మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశం
- రూ.16,466 కోట్లతో సిఫి డేటా సెంటర్ ఏర్పాటు





**అమరావతి,కలంకౌంటర్ :** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.

**వివిధ కంపెనీల పెట్టుబడుల వివరాలు :** 1.సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. 2. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. 3. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 4. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి.

**సిఫీ :** సిఫీ టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

**సత్వా :** సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా...

- 2లో

VAARAHI SILKS
Threads of Luxury, Woven with love...

Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK


BNR GOLD AND DIAMONDS SINCE 1999
Swarna Ashadam SALE
GOLD JEWELLERY
GET 599/- OFF PER GRAM
0% MAKING ON 916 GOLD JEWELLERY
DIAMOND JEWELLERY
0% WASTAGE
PER CARAT ₹49,999/- WITH EF COLOR, VVS CLARITY
POLKI JEWELLERY
0% V.A & 0% M.C ON POLKI JEWELLERY
OFFER VALID FROM JULY 9th TO JULY 27th
Vijayawada Governorpet | MG Road +91 89775 28277

# విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ఉద్దేశం

- కరెంట్ కట్ లు, లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఐదేళ్ల వైసీపీ హయాంలో విద్యుత్ శాఖ నిర్వీర్యం
- అవసరమైన ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, లైన్లు
- తూర్పు గోదావరి విద్యుత్ అధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి



**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరాల్లో ఇబ్బందులు లేకుండా చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు అంశాలపై చర్చించి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో జరుగుతున్న పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పనులు, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో సూర్యఘర్, కుసుమ్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న అన్నదాత లందరికీ వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియా తో మాట్లాడుతూ... విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అవసర మైన ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో పాటు అదనపు ట్రాన్స్ ఫార్మర్లు, అవసరమైన లైన్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాజమండ్రి వేదికగా రాబోయే గోదావరి పుష్కరాలకు విద్యుత్ అధికారులు ఇప్పటి నుంచి సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**విద్యుత్ శాఖపై అపోహలు సృష్టిస్తున్నారు....** ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. విద్యుత్ శాఖపై కొందరు అపోహలు సృష్టించి గందరగోళం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 75,000 వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామన్న మంత్రి తెలిపారు. రైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా నియమిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామిక, వ్యాపార ప్రాంతాల్లో వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే తనిఖీలు చేసి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. అదే విధంగా శాఖాపరమైన, నిర్వహణా పరమైన ఇబ్బదులు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఏపీ ఐ ఐ సి చైర్మన్ మంతెన రామ రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణతో పాటు విద్యుత సంస్థ ఎస్ ఈ కే తిలక్ కుమార్, ఇతర విద్యుత్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు చిత్రం హిట్

- జనసేన శ్రేణులు అన్నదానం
- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి,కలంకౌంటర్ :** పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత వస్తున్న మొట్టమొదటి సినిమా హరిహర వీరమల్లు, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా.. తిరుపతిలో ప్రతాప్ థియేటర్ వద్ద అభిమానుల నడుమ జనసేన నేతలు, నగర అధ్యక్షులు రాజారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు హాజరయ్యి అన్న వితరణను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా కుటుంబం, మెగా అభిమానులు ఇప్పుడు సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారని, ఆ కుటుంబం చేసే మంచికి, వారికి అంతా మంచే జరుగుతుందని, జనసేనాని పవన్ కళ్యాణ్ పై.. మెగా కుటుంబం పై ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, డిప్యూటీ సీఎం అయిన తర్వాత మా అధినేత పవన్ కళ్యాణ్ మొట్టమొదటిసారిగా నటించిన ఈ సినిమా ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాజారెడ్డి మాట్లాడుతూ.. గతంలో భీమ్లా నాయక్ సినిమాకు టికెట్ల రేట్లు పది ఐదు రూపాయలకు తగ్గించి పవన్ కళ్యాణ్ ను దెబ్బతీయాలని చూశారా అని, ఇప్పుడు మళ్లీ హరిహర వీరమల్లు బాయ్ కాట్ ఆస్టాగ్ అని వైసిపి వారు కుట్రలు పన్నుతున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా పవన్ కళ్యాణ్ అనే తుఫానును ఎవరు ఆపలేరు అన్న విషయాన్ని కుట్రలు పన్నుతున్న వైసీపీ శ్రేణులందరూ గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకములు పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో ఈరోజు కందుకూరు కోవూరు రోడ్డు జనార్ధన కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకములు, పెన్సిల్లు, పలకలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు సేవా రత్నరవ్వా శ్రీనివాసులు, గుర్రం చిన్న అల్లూరయ్య, పాఠశాల వైస్ చైర్మన్ రామరాజు, ఉపాధ్యాయులు బి.పద్మజ, అత్తోట రమేష్,ఇర్షాద్ అహ్మద్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోగా 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధిస్తాం









(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణుల్లో ఎక్కువ మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారేనని అన్నారు. ప్రస్తుతం ఏపీలో నో పావర్టీ మిషన్‌తో పనిచేస్తున్నామని దీని కోసం పీ4 విధానాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. పీ3 ద్వారా పెట్టుబడులకు మౌలిక వసతులు కల్పించటం లక్ష్యంగా పనిచేస్తే..పీ4 ద్వారా పేదలకు చేయూతను ఇస్తున్నట్టు తెలిపారు.

**టెక్నాలజీ-ఆధారిత పాలన, పెట్టుబడులకు ప్రోత్సాహం:** అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశానికి క్వాంటం వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. 2026 జనవరి నాటికి ఏపీలో క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని అన్నారు. యూఏఈ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ పాలన అంతా ఆన్‌లైన్‌లో జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 550 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్న రాష్ట్రంగా ఏపీ ఉందని అన్నారు. ఆధార్‌తో పాటు ఇళ్లను కూడా జియో ట్యాగింగ్ చేసి ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్టు వివరించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయం, పండ్ల ఉత్పత్తి, డైరీ, ఆక్వా లాంటి రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వినియోగం, నైపుణ్యం ఉన్న మానవ వనరుల పరంగానూ ఏపీ బలంగా ఉన్నట్టు సీఎం వివరించారు.

**ప్రతిపాదనలతో వచ్చి పెట్టుబడులు పెట్టండి..** పెట్టుబడి పెట్టాలని భావించిన మరుక్షణం నుంచే అనుమతులు వచ్చే వరకూ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. అనుమతుల అంశాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఈజ్ ఆఫ్ డూయింగ్- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లను వచ్చి పరీక్షించుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. సమీప భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీ రంగానిదేనని.. 5 గిగావాట్ల ఉత్పత్తి దేశీయ లక్ష్యంలో ఏపీ కూడా ముఖ్య భాగస్వామిగా మారుతుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడ ప్రాంతాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తామని అన్నారు. దీనికి సంబంధించి ఒక ఏడాది యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేశామన్నారు. పర్యాటక, ఆతిథ్యం, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్, ఆయిల్ గ్యాస్ , పెట్రో కెమికల్స్ రంగాల్లోనూ ఏపీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నట్టు సీఎం స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మాణం, నాలెడ్జి ఎకానమీ రంగాల్లో పెట్టుబడులు పెట్టొచ్చన్నారు. త్వరలోనే విశాఖ నగరంలో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని సీఎం వెల్లడించారు. త్వరలో అమరావతి నుంచి హజ్ యాత్రకు మక్కా వెళ్లే వారి కోసం ప్రత్యేక విమాన సర్వీసును ప్రారంభిస్తామని తెలిపారు. మరోవైపు లులూ లాంటి అంతర్జాతీయ షాపింగ్ మాల్ బ్రాండ్ విశాఖ, విజయవాడలో మాల్స్‌ను ఏర్పాటు చేస్తోందని త్వరలో అమరావతిలోనూ ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి సమక్షంలో ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు, యూఏఈ ఇన్వెస్టోపియా సంస్థలు పెట్టుబడులకు సంబంధించిన అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సదస్సులో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కే విజయానంద్, సీఐఐ ప్రెసిడెంట్ ఆర్.ముకుందన్, లూలూ ఇంటర్నేషనల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ యూసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం పెట్టుబడులకు సంబంధించి సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి మధ్య ద్వైపాక్షి చర్చలు జరిగాయి.

# చాగల్నాడు ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదల

- రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**రాజమహేంద్రవరం రూరల్ / కాతేరు,కలంకౌంటర్ :** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం ఉదయం కాతేరు గ్రామ పరిధిలోని చాగల్నాడు ఎత్తిపోతల పథకం కి రాజమహేంద్రవరం గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తో కలిసి మొదటి దశ సాగునీటి విడుదల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తొలుత గోదావరి నదికి హారతినిచ్చి, అనంతరం మోటారు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా రాజానగరం, అనపర్తి నియోజకవర్గాలలోని రంగంపేట, కోరుకొండ, రాజానగరం మండలాలలో గల 6,250 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. చాగల్నాడు మొదటి దశ నుంచి లీడింగ్ ఛానల్ ద్వారా కోలమూరు లో గల రెండవ దశకు అక్కడి నుంచి మరో లీడింగ్ ఛానల్ ద్వారా పాలచర్ల లోని మూడవ దశకు అక్కడి నుంచి కాలువ ద్వారా పొలాలకు సాగు నీరు చేరుతుందని తెలిపారు. చాగల్నాడు ఎత్తిపోతల పథకం మొదటి దశలో ప్రస్తుతానికి ఒక పంపు మాత్రమే పనిచేస్తోందని, మిగిలిన వాటికి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు (ఈ. ఈ) కె. వెంకటేశ్వర రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు (డి. ఈ) పి. పురుషోత్తం దొర, సహాయ కార్యనిర్వాక ఇంజనీరు (ఏ. ఈ) పి.సత్యనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, జల వనరుల శాఖ సిబ్బంది, రైతులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖకు మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు

(మొదటిపేజీ తరువాయి)

80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది.


**బీవీఎం :** కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ పార్క్ల నిర్మాణంలో అనుభవం ఉంది.

**ఏఎన్ఎస్ఆర్ :** ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

**113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు :** కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# ఆర్టీసీ బస్సులో200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాల వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్

- మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా రాష్ట్ర మహిళలు 6,680 కోట్లు ఆదా చేసుకున్నారు
- ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీలో ఆక్యుఫెన్సీ రేషియో 97 శాతానికి చేరింది
- కాలుష్యాన్ని నివారించేందుకు హైదరాబాదులో బ్యాటరీ బస్సులు వినియోగిస్తున్నాం
- కొద్ది రోజుల్లో హైదరాబాద్ నగర మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేస్తాం
- 20 వేల కోట్లతో రాష్ట్రంలో కొత్త రోడ్లు నిర్మాణం, మరమ్మతులకు శ్రీకారం



**హైదరాబాదు,కలంకౌంటర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6,680 కోట్లు ఆదా చేసుకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో పండుగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని మహిళలు పిల్లల చదువుల కోసం, దేవాలయాల సందర్శన, నగరాల్లో ఉద్యోగం వంటి పనుల కోసం ఆర్టీసీ సేవలను మహాలక్ష్మి పథకం ద్వారా ఉపయోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టీసీ మునిగిపోయే పడవ అని ఆరోజు అన్నారు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి నిలదొక్కుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. 200 కోట్ల ప్రయాణాలకు అయిన ఖర్చు 6,680 కోట్లు ఆడబిడ్డల పక్షాన ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఆడబిడ్డల ఆర్టీసీ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. ఆర్టీసీ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్త కొత్త విధానాలు తీసుకురావడం మూలంగా ఆదాయం పెరిగి ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2,400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆర్క్యుపెన్సి రేషియో 60 శాతంగా ఉంటే మహాలక్ష్మి పథకం ద్వారా అది 97 శాతానికి పెరిగిందని తెలిపారు. మహాలక్ష్మి పథకానికి ముందు ఆర్టీసీలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు వారి సంఖ్య 65 లక్షలకు చేరుకుందని వివరించారు. హైదరాబాదులో కాలుష్యం పెరుగుతుంది ఈ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలో ఉన్న డీజిల్ బస్సులను హైదరాబాద్ నగరం బయటికి దశలవారీగా షిఫ్ట్ చేస్తున్నారు. నగరంలో ఉన్న బస్సుల్లో 11 శాతం బ్యాటరీ బస్సులను జత చేశారు. ఇప్పటికే మూడు వేల బ్యాటరీ బస్సులను ఆర్డర్ ఇచ్చారు మరో 500 బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు అని తెలిపారు. ఈ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణమే కాదు వారికి వడ్డీ లేని రుణాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఇటీవలే బస్సుల అద్దెలకు సంబంధించిన కోటి రూపాయల నగదును నా ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారని వివరించారు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందిస్తున్నామని అందులో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21, 650 వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించామని వివరించారు. ఈనెల 12 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి సంబరాల్లో వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే హైదరాబాదు నగరంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ పండుగను హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మైలాసిస్టెంట్ క్షమ శాఖ మంత్రి సీతక్కల ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో 20వేల కోట్లతో కొత్త రహదారుల నిర్మాణం, ఉన్న రహదారుల మరమ్మతు, విస్తరణ కార్యక్రమాలు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్టీసీలో సురక్షితంగా ప్రయాణం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా సుఖమైన రవాణాకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

# శ్రీ శ్రీ పరమ పూజ్య వామనాశ్రమ ఆశీస్సులు తీసుకున్న వాణి వెంకట్ దంపతులు



**గుంటూరు, కలంకౌంటర్ :** శ్రీ శ్రీ పూజ్య వామనశ్రమ స్వామి ఆధ్వర్యంలో గుంటూరు కన్యకాపరమేశ్వరి గుడిలో జరుగుతున్న చాతుర్మాస వ్రత దీక్షలో భాగంగా త్రిపురమల్లు వాణి వెంకట్ దంపతులు సర్వసేవలో పాల్గొనడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ వాణి వెంకట్ మాట్లాడుతూ వైశ్యు కుల గురువు పరమ పూజ్య శ్రీ వామనాశ్రమ మహాస్వామిజి హల్దిపూర్ పీఠాధిపతి గుంటూరులో22 వ చాతుర్మాస వ్రతం చేయటం గుంటూరు ప్రజలందరి అదృష్టమని, కర్ణాటక తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి కూడా చాలామంది భక్తులు రోజు వస్తున్నారని అన్నారు. వామనాశ్రమ స్వామి ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ చాతుర్మాస వ్రతం ఆషాడ పౌర్ణమి నుండి భాద్రపద పౌర్ణమి వరకు రెండు నెలల పాటు గుంటూరులో జరుగుతుందని ప్రతిరోజు రెండు పూటలా పూజలు ,భక్త బృందాల చే భజనలు,స్వామి దర్శనము తీర్థప్రసాదాలు ఉంటాయని గుంటూరు పురజనులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వామి సేవ లో తరించాలని వాణి వెంకట్ కోరారు.

# నగరంలో 3600 అడుగుల త్రివర్ణ పతాకంతో దేశభక్తి ర్యాలీ

● వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో విస్తృత జాతీయ పతాక ప్రదర్శన









**ఒంగోలు,కలంకౌంటర్ :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ శిద్ధా వెంకట సూర్య ప్రకాష్ రావు ,సభ్యుల ఆధ్వర్యంలో, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ చొరవతో, జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీఆర్ దామోదర్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ , ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు, వివిధ పాఠశాలలు , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ గ్రౌండ్ నుంచి అద్దంకి బస్టాండ్ వరకు సుమారు 3600 అడుగుల పొడవైన జాతీయ జెండాతో బుధవారం ఈ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ జాతీయ జెండాను తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించడం మనకు గర్వకారణమని, మన ఆంధ్ర ప్రాంతానికి చెందిన మహోన్నత వ్యక్తికి ఇలాంటి గొప్ప ఘనత దక్కిందని, త్రివర్ణ పతాకాన్ని చూస్తేనే.. మనలో సహజంగానే దేశభక్తి, గర్వం ఉరకలేస్తాయని, మన గ్రామం, మన మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం, తల్లిదండ్రులు ఎలాగో మన త్రివర్ణ పతాకం అన్నా కూడా మనకు మంచి స్ఫూర్తి కలుగుతుంది. శాంతి, సహనం, అహింస అనే తత్వాన్ని మన జాతీయ జెండా చాటి చెబుతుంది. జాతీయ భావనను, సమైక్యతను పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషదాయకామని తెలిపారు. 3600 అడుగుల పొడవున్న జాతీయ జెండాతో ఒంగోలు నగరంలో నిర్వహించిన ర్యాలీ జిల్లా ప్రజల గర్వకారణంగా నిలిచింది. మువ్వన్నెల పతాకం రెపరెపలాడుతూ నగరాన్ని ముస్తాబుగా మార్చిందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందని, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందన్నారు. హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని విద్యార్థులు మరియు వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ యం. శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఐజీ ని కలిసిన ప్రొబేషనరీ సివిల్ ఎస్సైలు







**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖపట్నం రేంజ్ డిఐజీ కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ సివిల్ ఎస్సైలు డిఐజీ గోపీనాథ్ జట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఐజీ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విధి నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు అందించారు. అనంతపూర్, గ్రే హౌండ్స్ విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా, కర్నూలు ప్రాంతాలలో వివిధ రకాల శిక్షణ పొందిన తర్వాత, 5 నెలల పాటు జిల్లాల ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం వెళ్ళే ముందు డిఐజీ ని అధికారులు కలిశారు. 49 మంది ప్రొబేషనరీ పి ఎస్ ఐ లలో 33 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. వారిని క్రింది విధంగా జిల్లాల వారీగా కేటాయించారు. డిఐజీ మాట్లాడుతూ. పోలీస్ విభాగంలో విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, సేవా తత్పరత అత్యంత ముఖ్యమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం సాధన, పోలీసులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో విధులు, రికార్డులు, స్థానిక చట్టాలు, భౌగోళిక పరిస్థితులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సహచర ఉద్యోగులు, ప్రజలతో విశ్వాసపూర్వక సంబంధాలు ఏర్పరిచినప్పుడు సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని డిఐజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఆర్ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి తదితర అధికారులు, ప్రొబేషనరీ ఎస్సైలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతోనే ఆనందం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆరోగ్యంగా ఉంటే బాలికలు ఆనందంగా ఉంటారని ప్రశాంత జీవనం గడపగలుగుతారని శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా వైద్య విభాగ సమన్వయకర్త డా.సాయిప్రసాద్ అన్నారు. భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో భాగంగా స్థానిక కళాశాల బాలికల ప్రభుత్వ వసతి గృహంలో ఆరోగ్య పరిరక్షణ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి ఆరోగ్యానికి అనుసరించవలసిన సూత్రాలు, యుక్త వయస్సులో వచ్చే సమస్యలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, సెల్ ఫోన్లు వాడుకునే విధానంపై అవగాహన కల్పించారు. డా అరుణ కాత్యాయని మాట్లాడుతూ ఆడపిల్లలకు నెలసరులు ఆలస్యంగా రావడానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డా.వీరంకి రాజీవ్ మాట్లాడుతూ వయసులో ఉన్న ఆడపిల్లలు ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండడమే కాకుండా వివాహం అనంతరం ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. డా. తేజస్విని మాట్లాడుతూ యుక్త వయసులో కలిగే వ్యాధులు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. డా.నిఖిల చెవి ముక్కు గొంతు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డా శృతిక మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే అంశాలను సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ టి అనిత కుమారి, సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్, పోతుకూచి వరప్రసాద్, సేవదళ్ సభ్యులు కే నాగమణి, ఎస్ రుక్మిణి, రాజేశ్వరి, వసతి గృహ విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

# ఏఐతో బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● త్వరలో యాప్ రూపొందించనున్నట్లు వెల్లడి ● పీ-4 మోడల్‌తో హాస్టళ్ల దత్తత ● వచ్చే నెల 5లోగా హాస్టళ్లలో అడ్మిషన్లు ముగించాలి.. ● ఆగస్టు 30లోగా మరమ్మతులు, మరుగుదొడ్లు నిర్మించాలి... ● అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు ● హాస్టళ్లలో రాత్రి బస చేయాల్సిందే ● డీబీసీడబ్ల్యూఈవో, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఈడీల సమావేశంతో మంత్రి సవిత






**విజయవాడ,కలంకౌంటర్ :** ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు(ఫేషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ - ఎఫ్ఆర్ఎస్) ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశించిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**హాస్టళ్లలో రాత్రి బస చేయాల్సిందే...** బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటున్నారన్నారు.

**వచ్చే నెల 30లోగా పనులు పూర్తి చేయాలి...** రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**ఏఐతో హాస్టళ్ల పర్యవేక్షణ..** బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**పీ-4తో హాస్టళ్ల దత్తత...** సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు.

**ఆధునిక పరికరాలతో 'ఆదరణ'..** కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు.

# సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ అంకమ్మ తల్లికి ఆషాడం సారె







**కందుకూరు,కలంకౌంటర్ :** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి వైభవంగా మేళతాళాలతో ఆషాడం సారే సమర్పించారు. పట్టణంలోని పెద్ద బజారు నందు ఉన్న శ్రీ కోదండ రామాలయంలో నగర ఆర్యవైశ్య మహిళలు, పామూరు రోడ్డు నందు ఉన్న ఆర్యవైశ్య మహిళలు ఊరేగింపుగా బ్యాంకు బజార్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పొంగళ్ళు, పసుపు కుంకుమ, ఆషాడం సారే సమర్పించారు. మహిళా భక్తులు లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఈ సందర్భంగా సమరత సేవా ఫౌండేషన్ ప్రకాశం జిల్లా ధర్మ ప్రచారక్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఆషాడం సారె ఎంతో వైభవంగా సమర్పించుకున్నామని, ఈ కార్యక్రమానికి తటవర్తి జానీ, ఇస్కాల శోభారాణి, మాధురి సహకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సహ కన్వీనర్ సాధన, కందుకూరు ఖండ కన్వీనర్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ఆర్ఎస్ఎస్ కందుకూరు ఖండ సంఘ చాలాక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జున రావు, ఖండ ధర్మ ప్రచారక్ అనిల్, మండల మహిళా సహ కన్వీనర్ సత్యవతి, మంచిరాజు మురళీమోహన్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, కోట వెంకట నరసింహం, పిడికిటి వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, మాదాల మాల్యాద్రి,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, గుర్రం చిన్న అల్లూరయ్య, మురారి శెట్టి స్వామి, ఇస్కాల మురళీకృష్ణ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమలను గూర్చి మాట్లాడే అర్హత వైసిపి వారికి లేదు - ఎమ్మెల్యే ఇంటూరి



**నెల్లూరు, కలంకౌంటర్ :** నెల్లూరులో జరిగిన డిఆర్సి మీటింగ్ నందు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఏపీపీ పరిశ్రమను తరిమేసి మన ప్రాంత రైతులకు అన్యాయం చేసింది కాకా ఇంకా సిగ్గు లేకుండా మేము రైతుల కోసం పని చేస్తాం అని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు కరేడు లో 4500 ఎకరాలు తీసుకుంటున్నాము అని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.., సిగ్గు లేకుండా 20 వేల ఎకరాలు తీసుకోంటు న్నారు అని రైతులు కి అబద్ధం చెప్పి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అనే ఎమ్మెల్యే నాగేశ్వరరావు తీవ్రంగా మండిపడ్డారు.

# వర్షం నీటితో అధ్వానంగా రహదారులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి ... గత వారం నుంచి కురుస్తున్న వర్షాలు కారణంగా రోడ్లన్నీ జలమవుతున్నాయి. వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రతిరోజు వర్షం కురవడంతో రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. మోపిదేవి నుండి వెంకటాపురం వెళ్లే రహదారి వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో పలువురు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. రావివారిపాలెం నుండి వెంకటాపురం వరకు గుంటలు మయంగా రహదారి మారడంతో వర్షపు నీరు రోడ్డు మీద నిలిచి ఉంటుంది. అలాగే మోపిదేవి నుండి కొక్కిలిగడ్డ బొబ్బర్లంక వెళ్లే రహదారి సైతం అధ్వానంగా తయారయింది. మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో అద్వారంగా తయారయ్యాయి.






## ఇంద్రకీలాద్రి పై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు ఆషాఢ సారె సమర్పించే కార్యక్రమం లో భాగంగా ఆలయం కళకళ లాడుతోంది.

-విజయవాడ,కలంకౌంటర్ :



# ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ సంక్షేమం కోసం ప్రభుత్వం స్పందించాలి

- రాష్ట్ర సంఘం లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎంతో కాలంగా నిర్లక్ష్యం కాపాడుతున్న ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘం లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నంలో జరిగిన మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశానికి లంకెశెట్టి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం, గుడివాడ, పామర్రు, కైకలూరు కు చెందిన ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీ పెరిగిందని వాటి అందుకోవడానికి లక్షల రూపాయలు వెచ్చించి కెమెరాలు కొనవలసిన పరిస్థితి ఉందని బాలాజీ అన్నారు. ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు సబ్సిడీపై బ్యాంకు రుణాలతో కెమెరాలు కనుక్కొని అవకాశం కల్పించాలని స్టూడియోలు ఏర్పాటు కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలని బాలాజీ కోరారు. ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు గుర్తింపు పొందిన యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ0 అయ్యే విధంగా తగిన ఆదేశాలు ఇవ్వాలని బాలాజీ కోరారు. ప్రతి జిల్లా ముఖ్య కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల కోసం ఐదు సెంట్లు స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కూడా బాలాజీ కోరారు. మచిలీపట్నంలో నికాన్ కెమెరా తరఫున శ్రావణ్ కుమార్ ఫోటోగ్రాఫర్స్ తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చిలంకుర్తి శేషు, కార్యదర్శి కార్యదర్శి వంక అనంత కుమార్, కోశాధికారి మట్ట శ్రీరామ్ సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాదిరెడ్డి సత్యనారాయణ, బాబు, కైకలూరు ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# ముగ్గురు మైనర్లే..!

- యూ ట్యూబ్ చూసి దొంగతనం
- దొంగతనాలు చేసిన తీరు చూసి ఆశ్చర్యపోయిన డి.ఎస్.పి.
- 10 లక్షల విలువచేసే బంగారం, వెండి చోరీ







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఇటీవల మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పలుచోట్ల దొంగతనాలకి పాల్పడిన మైనర్ దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చోరీకి పాల్పడిన బంగారం, వెండి విలువ 10,20,000/- రూపాయలుగా పోలీసులు నిర్ధారించారు. శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన మైనర్లు చోరీకి పాల్పడటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. దొంగతనంకు పాల్పడిన మైనర్లను అదుపులోకి తీసుకొని, విశాఖపట్నం జువైనల్ కి తరలించారు. 'జువైనల్ కాంప్లిక్ట్ విత్ లా' క్రింద మైనర్లను విశాఖపట్నం తరలిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఐదుగురు నిందితులు దొంగతనాలు చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్నారన్నారు. వారి కదలికలపై సమాచారం అందుకున్న పోలీస్ శాఖ, తన పర్యవేక్షణలో సిబ్బంది చేర్పరిచిన ప్రత్యేక బృందం సదర్ నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని సుమారు 10 లక్షలు విలువైన బంగారు మరియు వెండి వస్తువును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలు క్రమం తప్పక పాఠశాలకు వెళ్తున్నారా? లేదా? అని, వారిని ఎప్పుడూ ఒక కంట కనిపెట్టాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలు ఏరా ప్రవృత్తికి అలవాటు పడకుండా బాధ్యతాయుతంగా ఉంటున్నారా? లేదా? అని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, తమ పిల్లలు చెడుసావాసాలకి దూరంగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని, డీఎస్పీ కోరారు. దొంగతనం ఛేదించిన పోలీసులకి డీఎస్పీ రాజా ఒక్కొక్కరికి 5000/- రూపాయలు రివార్డు అందించారు. రాబర్ట్ సన్ పేట ఎస్ఐ ఏసుబాబు, మచిలీపట్నం ఎస్ఐ బి ప్రభాకర్ రావు, మచిలీపట్నం కానిస్టేబుల్ బి శ్రీనివాసరావు, బందర్ సబ్ డివిజన్ క్రైమ్ సిబ్బంది జె శ్రీనివాస్, కే శ్రీనివాస రావు, జి కోటేశ్వరరావు, జి రామకృష్ణ లను డీఎస్పీ రాజా ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందించారు.

# సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

-కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ప్రధమ లక్ష్యమని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. బుధవారం కానూరులో 3, 4 బూత్ ల్లో జరిగిన సుపరిపాలన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ కూటమి ప్రభుత్వ పాలన పై, ప్రజలకు అందిస్తున్న పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా 'గోపు' ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వివరాలు సేకరించిన ఆయన కూటమి మొదటి సంవత్సర పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, పెన్షన్లు, దీపం పథకం, రోడ్లు వేయించడం పై నూటికి నూరు శాతం ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. అతి త్వరలో అనగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతోందని, ప్రజల హర్షధ్వానాల మధ్య గోపు సత్యనారాయణ తెలిపారు. పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, బోట్ల సాయి, మోకా రాజు, చిన్నా, కొక్కిలిగడ్డ గోవింద్ లు పాల్గొన్నారు.



స్థానిక నేతాజీ మిత్ర మండలి ఆధ్వర్యంలో బాల గంగాధర తిలక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# మంత్రికి సన్మానం





**నెల్లూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ నెల్లూరుకు విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సే గు షణ్ముఖరావు ,మహాసభ కార్యవర్గ సభ్యులు భవనాసి సురేష్ బాబు ,తరుణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com